**G20 నాయకుల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాన మంత్రితో ప్రధాని భేటీ (నవంబర్ 21, 2025)**

నవంబర్ 21, 2025

దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో నిర్వహించబడుతున్న G20 నాయకుల శిఖరాగ్ర సమావేశం సందర్భంగా నేడు ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి గౌరవనీయులు శ్రీ ఆంథోని అల్బనీస్ గారిని గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. 2020 లో ఇరు దేశాల మధ్య సంబంధాన్ని సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచిన తరువాత గత ఐదు సంవత్సరాలలో భారతదేశం మరియు ఆస్ట్రేలియా మధ్య సహకారం మరింత లోతుగా మరియు వైవిధ్యభరితంగా మారినందుకు ఇరువురు నేతలు సంతృప్తిని వ్యక్తం చేశారు. భారతదేశంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి పట్ల ప్రధాన మంత్రి అల్బనీస్ తన సంతాపాన్ని తెలియజేసారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ పోరాటాన్ని బలోపేతం చేయడానికి ఇరువురు నాయకులు వాగ్దానం చేశారు.

2. రాజకీయ మరియు వ్యూహాత్మక, రక్షణ మరియు భద్రత, ఇంధనం, వాణిజ్యం మరియు పెట్టుబడి, అరుదైన ఖనిజాలు, సాంకేతికత, మొబిలిటీ, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలతో సహా విస్తృత శ్రేణి రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడంపై ఇరువురు నాయకులు చర్చించారు. పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ప్రాంతీయ, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రధానమంత్రులు అభిప్రాయాలను పంచుకున్నారు.

3. తరచుగా జరుగుతున్న ఉన్నత స్థాయి సంప్రదింపులు ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లాయి అని ఇరువురు నాయకులు అంగీకరించారు. భారతదేశం మరియు ఆస్ట్రేలియా మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు  ఇరువురు నాయకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

నవంబర్ 21, 2025

జోహాన్నెస్‌బర్గ్